జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు...సన్నిహితులు...ఆపదలో ఆదుకునే తత్వం గల
మహోన్నత వ్యక్తి.. శ్రీ నక్క రామరాజు గారికి హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ...
ఎస్.లక్ష్మీపతి



సంచలన సాయంకాల పత్రిక
# సత్యం
https://www.satyamdaily.net/
శనివారం 19-10-2024
సంపుటి: 20 సంచిక: 176
పేజీలు: 4 వెల: రూ.1


## గంజాయి ముఠాలో కీలకం 65

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్లాలో వేలాది మంది యువత గంజాయి మత్తులో జోగుతుండటం, అందులోనే నేరాలకు, ఘోరాలకు పాల్పడటం వెనుక 65 మంది కీలకంగా ఉన్నట్టు జిల్లా పోలీసు యంత్రాంగం గుర్తించిందని విశ్వసనీయ వర్గాల భోగట్టా. ఇంతవరకు గంజాయి మీద ఉక్కుపాదం మోపేవారు లేకపోవడంతో రాష్ట్రాలు దాటి రవాణా అవుతున్న గంజాయి వెనుక అటు ఒడిశా, ఇటు శ్రీకాకుళం జిల్లాకు సంబంధించి 65 మంది కీలక నిందితులు ఉన్నట్టు తెలుస్తుంది. ఇటీవల శ్రీకాకుళం ఎస్పీ కేవీ మహేశ్వర్‌రెడ్డి ఒడిశా రాష్ట్రం గంజాం ఎస్పీతో మాట్లాడారు. జిల్లాలో గంజాయి ఒడిశా నుంచే ప్రధానంగా వస్తుందని, ఇందుకు సంబంధించి రెండు జిల్లాల పోలీసు యంత్రాంగం సహకరించుకోవాల్సి ఉందని పిలుపునివ్వడంతో ఒడిశాలో గంజాయిని ఆంధ్రాకు పంపిస్తున్నవారి వివరాలను ఎస్పీకి అందజేసినట్లు తెలుస్తుంది. వీరి నుంచి జిల్లాలో ఎవరెవరు కొనుగోలు చేస్తున్నారని ఇక్కడి పోలీసులు ఆరా తీయడంతో ఆంధ్రా-ఒడిశా కలిపి 65 మంది ఈ గంజాయి రవాణా, విక్రయంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని తేలింది. ప్రస్తుతం వీరంతా అజ్ఞాతంలో ఉన్నట్టు భోగట్టా. రెండు రాష్ట్రాల సయోధ్య మేరకు జిల్లాలో నాలుగు చెక్‌పోస్టులను ఎస్పీ ఏర్పాటు చేశారు. ఇందులో నిత్యం తనిఖీలు జరుగుతుండటంతో ఎక్కడికక్కడ ఆమధ్య గంజాయి పట్టుబడింది. ఆంధ్రా బోర్డర్ వరకు తీసుకువస్తున్న ఒడిశా వ్యాపారులు ఆంధ్రాలో ఇచ్ఛాపురం, మెళియాపుట్టి, పాతపట్నం వంటి ప్రాంతాల నుంచి తరలిస్తున్నట్టు తేలింది. గతంలో కేవలం ముడిగంజాయి మాత్రమే సరఫరా అయ్యేది. ఇప్పుడు గంజాయి సిగరెట్లు తయారుచేసి పంపిణీ చేస్తున్నట్టు పోలీసు నిర్ధారణలో తేలినట్టు భోగట్టా, తాజాగా గంజాయి అమ్ముతున్న నలుగుర్ని స్థానిక టూటౌన్ పోలీసులు శుక్రవారం సాయంత్రం పట్టుకోగా, అందులో బాకర్‌సాహెబ్‌పేటకు చెందిన 16 ఏళ్ల మైనర్ బాలుడు ఉండటం కొసమెరుపు. ఎక్కువగా రవాణాలో మైనర్లనే వాడుకుంటున్నట్టు తేలింది.


ICL COURIER
INTERNATIONAL COURIER & CARGO
విదేశాలకు అతి తక్కువ ధరలో వేగవంతమైన సర్వీసు
» పచ్చళ్లు » బట్టలు » పిండివంటలు » బుక్స్ » స్వీట్స్ » మెడిసిన్స్ మొదలగునవి పంపించబడును.
- Free Door Step Pickup - World wide Services
- Low Cost & Fastest Delivery - Easy Online Tracking
- Safe & Secure Delivery - Free Box Packing
దూదివారి కోవెల ప్రక్కన, చిన్నబజార్ రోడ్, శ్రీకాకుళం.
9989172822, 9505944472, 9248199493

రోయ్ లే-అవుట్‌లో
40x40 కమర్షియల్ గొడౌన్ గ్రౌండ్ ఫ్లోర్
40x40 ఫస్ట్ ఫ్లోర్
అద్దెకు ఇవ్వబడును
కాంటాక్ట్ నెంబర్లు 9441937973 9440343432

సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను
శ్రీకాకుళం జిల్లాలో అమరాన్ బ్యాటరీలు, ఇంజిన్ ఆయిల్స్ అమ్మేందుకు మార్కెటింగు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ కనీస విద్యార్హత గల 25 సంవత్సరాల లోపు వయసు గలవారై ఉండాలి. మార్కెటింగ్‌లో అనుభవం గలవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి గలవారు పూర్తి బయోడేటాతో అక్టోబరు 23న ఉదయం 11 గంటలకు హాజరుకావలెను.
AMARON LASTS LONG, REALLY LONG.
కిరణ్ ఆటోమొబైల్స్, పెద్దపాడు రోడ్డు, శ్రీకాకుళం-532 001,
సెల్: 9490 222 716, 94401 95005






గడిచిన ఎన్నికల్లో ఎలాగైనా అధికారంలోకి రావాలంటే ముందుగా ఎమ్మెల్యేలు గెలవాలి. వారు గెలవాలంటే సొమ్ములు విరివిగా ఖర్చు చేయాలి. అధికారం కోసం కోట్లు ఖర్చు చేసిన ఎమ్మెల్యేలు ఇప్పుడు వైన్, మైన్ తమ పరిధిలో లేదని తేలడంతో చేసిన ఖర్చును తిరిగి సంపాదించలేమని బాధపడుతున్నారు. జిల్లాలో ప్రస్తుతం 12 ఇసుక రీచ్‌లు బయటి వ్యక్తులకు కట్టబెట్టడంతో, అదే నదిలో వేరే చోట నుంచి తవ్వకాలు జరపడం మినహా మరో మార్గం లేదని భావిస్తున్నారు. వివరాల్లోకి వెళితే..

# ఇలా అయితే 'రీచ్' కాలేము

- ✔ ఇసుక పెత్తనంపై ఎమ్మెల్యేల అసంతృప్తి
- ✔ నామినేషన్ పద్ధతిలో ధారాదత్తం
- ✔ టెండర్ల ప్రక్రియ వట్టి బూటకం
- ✔ నదిలో రెండోవైపు తవ్వకాలకు సిద్ధం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్లాలో 12 ఇసుక రీచ్‌లకు టెండర్లు ఆహ్వానించి వాటికి దరఖాస్తు చేసుకున్నవారిలో అర్హులకు కాంట్రాక్ట్ ఇస్తామని ఓ కమిటీ వేసి తీరా నాలుగు రోజులు నాన్చిన తర్వాత వాటిని పక్కనపెట్టి నామినేషన్ పద్ధతిలో అమరావతి వర్గాలకు కట్టబెట్టారు. ఈ నెల 16 నాటికి జిల్లాలో ఇసుకరీచ్‌లు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. అందుకోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి పత్రికల్లో టెండరు ప్రకటన కూడా ఇచ్చింది. కానీ ఇదంతా శుద్ధ దండగే. ముందుగా ఈ నెల 6న ఇసుక రీచ్‌లకు టెండర్లు ఆహ్వానించి, 14న బిడ్‌లను తెరిచి నాలుగు రోజుల తర్వాత వాటిని రద్దు చేసినట్టు ప్రకటించారు. టెండర్లు దాఖలు చేసిన 38 మంది కూడా అనర్హులని చెప్పి మొదటిగా గోపాలపెంట రీచ్‌ను విశాఖకు చెందిన ఒక రెడ్డికి నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు. రాష్ట్రంలో ఒక మంత్రికి (శ్రీకాకుళం కాదు) అత్యంత సన్నిహితుడు కావడంతో గోపాలపెంట రీచ్‌ను టెండర్ల ద్వారా ఇవ్వకుండా నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు. మిగిలిన వాటికి కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తామని ముందుగా ఒక సంకేతం పంపారు. అనుకున్నట్టుగానే నివగాం, బట్టేరు, హయాతినగరం, బూరవల్లి, అంబళ్లవలస ర్యాంపులను శుక్రవారం సాయంత్రం నామినేషన్ పద్ధతిలో టీడీపీ నాయకుల అనుయాయులకు కట్టబెట్టారు. అలాగే ఈ నెల 16న టెండర్లను ఆహ్వానించిన ఆమదాలవలస పరిధిలోని పురుషోత్తపురం 1,2, ముద్దాడపేట, ఎచ్చెర్ల పరిధిలోని ముద్దాడపేట, శ్రీకాకుళంలోని కిల్లిపాలెం, నరసన్నపేటలోని పర్లాం రీచ్‌లను తాజాగా శనివారం ఆరుగురు వ్యక్తులకు నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టారు. దీంతో జిల్లాలో మొత్తం 12 రీచ్‌లు టెండర్లు లేకుండా నామినేషన్ పద్ధతిలోనే వేరేవారి చేతిలోకి వెళ్లిపోయాయి. ఇక్కడ జిల్లా ఉన్నతాధికారులు, మైన్స్ అధికారులను నిందించి ప్రయోజనం లేదు. ఎందుకంటే పైవారు శాసిస్తారు, వీరు పాటిస్తారు.

ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా అనధికారికంగా అన్ని రీచ్‌ల్లో తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. అధికారికంగా నారాయణపురం ఆనకట్ట వద్ద, గార పరిధిలో డీ-సిల్టేషన్‌ను కూటమి ప్రభుత్వ - మిగతా 4లో



## మేలు చేస్తున్నారా.. ముంచేస్తున్నారా?

- మార్కెట్ ధరలకే ప్రభుత్వం అమ్మకాలు
- డిమాండ్ తగ్గినా ధర తగ్గించని వ్యాపారులు
- రైతుబజారు పేరుతో రేటు పెంచేస్తున్న హోల్‌సేలర్లు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ప్రభుత్వమే నిత్యావసరాల ధరలను పెంచేందుకు అవకాశం ఇచ్చేలా వ్యవహరిస్తోంది. బహిరంగ మార్కెట్‌లో లభ్యమయ్యే పప్పు, వంటనూనె ధరలను ఉద్దేశపూర్వకంగానే ప్రభుత్వం హైప్ చేసి రైతుబజార్లో పౌర సరఫరాల శాఖ ద్వారా ప్రత్యేక విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేసి విక్రయిస్తున్నట్టు విమర్శలు ఎదుర్కొంటోంది. టీడీపీ హయాంలో 2016లో కందిపప్పు ధర బహిరంగ మార్కెట్‌లో రూ.100కు చేరింది. దీంతో ప్రభుత్వం హడావుడిగా రైతుబజార్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి రూ.90కి అందుబాటులోకి తీసుకువచ్చింది. అప్పటి వరకు బహిరంగమార్కెట్‌లో కిలో కందిపప్పు రూ.60కే లభించేది. ఎప్పుడైతే ప్రభుత్వం రైతుబజార్లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటుచేసి రూ.90కి విక్రయించడం ప్రారంభించారో హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులంతా కిలో కందిపప్పు రూ.90కి ఫిక్స్ చేసేశారు. ఈ ఏడాది జూలై, ఆగస్టులో కందిపప్పు ధర బహిరంగ మార్కెట్‌లో రూ.180కి చేరిందని ప్రచారం కావడంతో కూటమి ప్రభుత్వం హడావుడిగా రైతుబజార్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేసి కిలో కందిపప్పు రూ.160కి విక్రయించడం ప్రారంభించింది. అప్పటి వరకు సాధరణ రకం కందిపప్పు బహిరంగ మార్కెట్‌లో రూ.140కు లభ్యమయ్యేది. ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటుచేసిన తర్వాత హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులు సాధారణ రకం కందిపప్పును రూ.160కు పెంచి విక్రయించడం ప్రారంభించారు. మేలురకం కందిపప్పు అప్పుడూ, ఇప్పుడూ రూ.180కే విక్రయిస్తున్నారు. సాధారణ రకం కందిపప్పును కర్నూల్ నుంచి, మేలు రకం కందిపప్పును మహారాష్ట్ర నుంచి దిగుమతి చేసుకొని విక్రయిస్తున్నారు. ప్రస్తుతం ప్రత్యేక కౌంటర్లు ఎత్తేయడంతో ప్రభుత్వం నిర్ణయించిన ధరకే బహిరంగ మార్కెట్‌లో వ్యాపారులు విక్రయిస్తున్నారు.




### ఉద్దేశపూర్వకంగానే పెంచారు

ఇప్పుడు వంటనూనెల ధరల విషయంలోనూ ప్రభుత్వం తప్పటడుగులు వేస్తుందని ఆరోపణలున్నాయి. బహిరంగ మార్కెట్‌లో ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేసేలా ప్రభుత్వం ప్రకటించిన ధరలున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ధరలను అదుపు చేయడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటుచేస్తున్నట్టు హడావుడి చేసి హోల్‌సేల్, రిటైల్ వ్యాపారులకు అనుకూలంగా ధరలు నిర్ణయించి రైతుబజార్లు, మార్కెట్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసింది. ప్రభుత్వం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడానికి ముందు వరకు పామాయిల్ ప్యాకెట్ రూ.90,సన్‌ఫ్లవర్ రూ.101కి - మిగతా 4లో


మా కస్టమర్లకు, శ్రేయోభిలాషులకు ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలతో...
వేక్స్ మై కార్ కేర్ స్టూడియో
PREMIUM CAR WASH
HYBRID CERAMIC COATING
INTERIOR DETAILING TREATMENT
EXTERIOR RESTORATION TREATMENT
RETAIL SALES - CAR CARE PRODUCTS
TurtleWax
శ్రీ వెంకటేశ్వర వేక్స్ మై కార్
గురుదత్త ఏజెన్సీ ప్రక్కన, పెద్దపాడు రోడ్డు, శ్రీకాకుళం Cell: 95021 96111, 95159 55148

ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, మమ్ములను ఆదరిస్తున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ.. ఎప్పటివలె మమ్ములను ఆదరిస్తారని కోరుకుంటున్నాం..
శ్వేతాస్ బొటిక్
బ్రాంచ్-2
సోనోవిజన్ ఎదురుగా, జీటీ రోడ్డు, శ్రీకాకుళం
సెల్: 84979 19219

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు.. సన్నిహితులు..
ఆనందమయి కళ్యాణమండపం అధినేత..
శ్రీ నక్క రామరాజు గారికి
హృదయపూర్వక
జన్మదిన శుభాకాంక్షలు
తెలియజేసుకుంటూ..
జి.సుదర్శన్

జన్మదిన శుభాకాంక్షలు
మాకు అత్యంత ఆప్తులు...సన్నిహితులు...ఆపదలో ఆదుకునే తత్వం గల
మహోన్నత వ్యక్తి.. ఆనందమయి కళ్యాణ మండపం అధినేత..
మా సోదర సమానుడు...శ్రీ నక్క రామరాజు గారికి
హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ...
రుప్ప శేషగిరిరావు (గిరి)
35వ డివిజన్ వైకాపా ఇన్‌చార్జ్, శ్రీకాకుళం.

• ఎడిటోరియల్

## మత్తు నిరోధానికి కామన్ అజెండా ఉండాలి

'గంజాయి పండించినా, కాల్చినా, రవాణా చేసినా, అమ్మినా అదే ఆఖరి రోజు' ఏపీ సీఎం చంద్రబాబు బుధవారం కేబినేట్ భేటీ తర్వాత చేసిన కామెంట్స్ ఇవి. గత అయిదేళ్లుగా గంజాయి రాష్ట్రంలో విపరీతంగా పెరిగిపోవడం, నేరాలకు గంజాయి బానిసలే కారణం కావడం.. ఏపీలో ఆందోళన కలిగిస్తోంది. ఉత్తరాంధ్ర మన్యం నుంచి విపరీతంగా గంజాయి సప్లై కావడం, ఆ గంజాయికి ఏపీతో పాటుగా సరిహద్దు రాష్ట్రాల్లో కూడా డిమాండ్ ఉండటంతో ఓ రాజకీయ పార్టీ నేతలు బాగా దండుకున్నారని వార్తలు వచ్చాయి. అప్పట్లో ఓ ఉన్నత పోలీస్ అధికారి పదవి పోవడానికి గంజాయి తోటలు కాల్చడమే కారణమనే వార్తలు కూడా వచ్చాయి. ఇప్పుడు గంజాయి విషయంలో సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా ఉన్నారు. ఈ విషయంలో పోలీసులకు కూడా బలమైన ఆదేశాలు వెళ్లాయి. అందుకే పోలీసులు కూడా ఇప్పుడు గంజాయి విషయంలో చిన్న క్లూ దొరికినా వెంటాడుతున్నారు, వేటాడుతున్నారు. గురువారం చిత్తూరు జిల్లాలో రెండు కేజీల గంజాయి పట్టుకోవడంతో పాటు మారణాయుధాలు కూడా ఇద్దరి నుంచి స్వాధీనం చేసుకోవడం కలకలం రేపిన అంశంగా చెప్పాలి. ఇక తెలంగాణాలో కూడా గంజాయి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. భద్రాచలం, ములుగు అడవుల నుంచి పెద్దఎత్తున గంజాయిని సప్లై చేస్తున్న సంగతి తెలిసిందే. దీనితో ఆ గంజాయిపై తెలంగాణా పోలీసులు భారీ ఎత్తున చెక్‌పోస్ట్‌లు ఏర్పాటుచేసి నిఘా పెంచారు. హైదరాబాద్‌లో గంజాయి ఆయిల్, చాక్లెట్‌లు పెద్ద ఎత్తున స్వాధీనం చేసుకుంటున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గత నెల రోజుల్లో దాదాపు 40 కేజీలకు పైగా గంజాయి స్వాధీనం చేసుకున్నారు. డ్రగ్స్‌పై కూడా హైదరాబాద్‌లో పోలీసులు సీరియస్‌గా నిఘా పెట్టారు. ఈ తరుణంలో ఓ కీలక సమాచారం ప్రభుత్వ వర్గాల్లో చక్కర్లు కొడుతోంది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి గంజాయి దేశ వ్యాప్తంగా ఎక్కువగా సప్లై కావడంతో ఉమ్మడి వ్యూహాన్ని అమలు చేసేందుకు సిద్ధమవుతున్నారు సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి. బుధవారం చంద్రబాబు మాట్లాడుతూ గంజాయి విషయంలో కొత్త చట్టం చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. దీనికి అదనపు బలగాలను కూడా కేటాయిస్తామన్నారు. దీనితో రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా ఓ చట్టాన్ని రూపొందించే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. దీనికి కేంద్ర సహకారం కూడా తీసుకునేందుకు ముఖ్యమంత్రులు సిద్ధమయ్యారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా దీనికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. ఆపరేషన్ కగార్‌తో మావోలను వేటాడుతున్న కేంద్రం.. మావోల ఆర్థిక వనరులపై దెబ్బకొట్టేందుకు సిద్ధమైంది. వారి ఆర్థిక వనరులలో గంజాయి కీలకం అనే వార్తలు చూస్తూనే ఉంటాం. చత్తీస్‌ఘడ్‌లో బలగాల కూంబింగ్ పెరగడంతో తెలంగాణా వైపు వస్తున్నారు మావోలు. అందుకే ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా సరిహద్దుల్లో బలగాలు మోహరించాయి. ఇదే సమయంలో గంజాయి కూడా అక్రమ రవాణా జరిగే అవకాశం ఉంది. దీనితో రెండు తెలుగు రాష్ట్రాలు సంయుక్తంగా రూపొందించే చట్టానికి కేంద్రం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్టు సమాచారం. గతంలో గంజాయి సమాచారం పోలీసుల వద్ద ఉన్నా పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. ఏమని ప్రశ్నిస్తే.. తాగేవాళ్ల మీద చర్యలు తీసుకోడానికి చట్టాలు ఒప్పుకోవని, విక్రయించేవారు రాష్ట్రంలో లేరని చెప్పేవారు. కానీ ఈసారి వచ్చిన ప్రభుత్వాలు ఈ అంశంపై కఠినంగా వ్యవహరిస్తున్నాయి. గంజాయి సేవించినవారిని సైతం జైలుకు పంపడానికి వెనుకాడటంలేదు. ఇందుకోసం పోలీసు శైలి ఉపయోగిస్తున్నారు. ఇది గతి తప్పనంతవరకు ఫర్వాలేదు. గంజాయి అమ్ముతున్నారన్న సమాచారం ఉంటే రైడ్ చేయడానికి స్టేషన్‌లో ఉన్న గంజాయిని వారి వద్ద ఉంచి జైలుకు పంపిన సందర్భాలూ ఆఫ్ ది రికార్డుగా మీడియాకు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో గంజాయికి కేరాఫ్ అడ్రస్‌గా ఉత్తరాంధ్ర జిల్లాలే మారాయన్నది నిర్వివాదాంశం. ఎందుకంటే.. ఇందులో శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలు ఒడిశాతో బోర్డర్ పంచుకోగా, విశాఖపట్నం ఉమ్మడిజిల్లాలో అరుకు, పాడేరు వంటి గిరిజన ప్రాంతాలు ఉన్నాయి. గతంలో ఎక్సైజ్ శాఖను నిర్వీర్యం చేసి సెబ్ అనే ఓ కొత్త విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వీరి పని గంజాయి, నాటుసారాపై దాడులు నిర్వహించడం. కానీ ఎక్కడా దీన్ని కంట్రోల్‌లో పెట్టినట్టు మనకు కనపడలేదు. కారణం పక్క రాష్ట్రాల్లో గంజాయి పంట విరివిగా ఉండటం, రాష్ట్రంలో ఆదివాసీలు నివసించే చోట వారిని కాపలాగా పెట్టి స్మగ్లర్లే పంటను పండించడం వల్ల చర్యలు తీసుకోవడం కష్టమైంది. అయితే ఈసారి కేంద్ర ప్రభుత్వమే ఇందుకోసం ప్రత్యేక దళాలు నియమించడం వల్ల ఈ ఫోర్స్‌కు మరింత శక్తి సమకూరుతుంది. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా, ఆ మూలాలు రాష్ట్రంలో ఉండటం తల దించుకునే విషయం. అంతర్రాష్ట్రీయ జనాల కోసం ట్రిబ్యునల్ ఉన్నట్టే మాదకద్రవ్యాల నిరోధానికి కూడా ఒక కామన్ అజెండా అవసరం.

# అక్షరాలా ఆమె మహాతల్లి..!



ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ పోస్టు ఒకటి కనిపించింది. 16 సంవత్సరాల క్రితం సెన్సేషన్ జననం అని, ఏమిటీ అంటే.. ఏడుగురు ఒకేసారి పుట్టారు. వాళ్లంతా బతికే ఉన్నారు. ఇదుగో తల్లిదండ్రులతో వాళ్లందరూ ఒకే ఫోటోలో. ఇదీ ఆ పోస్టు సారాంశం. కానీ, నాకు తెలిసి వాళ్లు పుట్టింది 16 ఏళ్ల క్రితం కాదు. మెక్‌కాఘే సెప్టపుల్స్‌గా ఈ ప్రసిద్ధులు పుట్టింది 1997లో. అంటే దాదాపు 27 ఏళ్ల క్రితం. ప్రపంచంలో పుట్టిన ఏడుగురు కవలలూ బతికిన మొట్ట మొదటి ఉదాహరణ. తర్వాత కూడా కొన్ని ఉదాహరణలు. ఈ ఫోటోలోని వాళ్లలో అందరూ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. కొందరు పెళ్లి చేసుకుని తల్లులు, తండ్రులు కూడా అయిపో యారు. సరే, ఇంకాస్త సబ్జెక్టులోకి వెళ్దాం.



ఒకసారి తల్లి కడుపు నుంచి ఒకరే పుడతారు. ఇద్దరు పుడితే కవలలు అంటాం.. ముగ్గురు పుడితే ఏమనాలి..? నలుగురు, అయిదుగురు, ఆరుగురు..? సంఖ్యను బట్టి పదం ఉందా..? లేనట్టుంది..!! కానీ ఇంగ్లిషులో పదిమంది వరకూ పిల్లలు ఒకేసారి పుట్టినా, వాళ్ల సంఖ్యను బట్టి పేర్లున్నయ్. ఇద్దరయితే ట్విన్స్, ముగ్గురయితే ట్రిప్లెట్స్, నలుగురయితే క్వాడ్రుప్లెట్స్, ఐదుగురయితే క్వింటుప్లెట్స్, ఆరుగురయితే సిక్స్‌ట్యూప్లెట్స్, ఏడుగురయితే సెప్టుప్లెట్స్, ఎనిమిదిమందయితే ఆక్టుప్లెట్స్, తొమ్మిదిమందయితే నానుప్లెట్స్, పదిమంది సంతానం – డెకాప్లెట్స్. అంతే.. అంతకుమించి ఎవరూ ఊహించలేరు.

భారతంలో కౌరవులు వందమంది పుట్టారు కానీ, వందమందిగా ఒకే జననం కాదు. అది వేరే కథ. నిజానికి ఒక మహిళ గరిష్టంగా ఎంతమందికి ఒకేసారి జన్మనివ్వగలదు..? ముగ్గురు, నలుగురిని ఒకేసారి కనడం అంటేనే ఓ పెద్ద యజ్ఞం. కానీ ఐదుగురు, ఆరుగురు, ఇలా తొమ్మిది మంది వరకూ కన్నట్టు రికార్డులున్నయ్. అసాధారణం ఏమీ కాదు, కాకపోతే అరుదు, అత్యంత అరుదు. అశాస్త్రీయం కూడా కాదు. అండం ఫలదీకరణం చెందాక తల్లి కడుపులో ఎక్కువ ఎంబ్రయోలుగా విభజించబడితే ఇలాంటి జననాలుంటయ్.



ఆమధ్య పదకొండో తేదీ పదకొండో నెల రెండు వేల పదకొండో సంవత్సరంలో ఓ మహిళ ఒకేసారి పదకొండు మందికి జన్మనిచ్చినట్టు ఎడాపెడా వార్తలు రాశారు కొందరు. కానీ పూర్తి ఫేక్. ఒకేసారి పది మందిని కన్న ఉదాహరణే లేదు ఈనాటికీ. తొమ్మిది మందిని ఒకేసారి కన్న ఉదాహరణలు రెండు ఉండేవి. 1971లో సిడ్నీలో ఐదుగురు మగ, నలుగురు ఆడ శిశువులు, కానీ ఏడుగురే బతికారు. తర్వాత ఆరు రోజులకు మరో మగశిశువు మరణించాడు. 1999లో మలేషియాలో సేమ్. ఐదుగురు మగ, నలుగురు ఆడ శిశువులు. కానీ ఎవరూ బతకలేదు. ఇరుకు గర్భాశయం, ఎక్కువ పిండాలు, సరైన ఎదుగుదల ఉండదు, అందుకే మరణాలు.

మూడేళ్ల క్రితం పశ్చిమ ఆఫ్రికాలోని మాలీకి చెందిన హలిమా సిస్సే అనే పాతికేళ్ల యువతి తొమ్మిదిమందికి జన్మనిచ్చింది. ఇదే ఇప్పటి వరకు మానవ చరిత్రలో రికార్డు. ఎందుకంటే, అందరూ ప్రస్తుతం సజీవం. నిజానికి ఆమె కడుపులో ఏడుగురు శిశువులు ఉన్నట్టుగా స్కానింగు సమయంలో లెక్కకట్టారు. మాలీలో సరైన వైద్యవసతులు లేవని మార్చిలోనే మొరాకోకు తరలించారు. ఇప్పుడు ఐదుగురు ఆడ, నలుగురు మగ శిశువులు జన్మించారు. అంటే, అనుకున్న సంఖ్యకన్నా ఇద్దరు అదనం. వాళ్లను స్కానింగులో కూడా గుర్తించలేకపోయారు మొదట్లో.

ఆ భార్యాభర్తల కుటుంబ నేపథ్యం వంటి వివరాలేమీ అక్కడి నుంచి వస్తున్న వార్తల్లో లేవు. కానీ ఈమె ఎట్లా మోసిందో, ఏం అవస్థలు పడిందో గానీ అసలు కవల పిల్లల్ని పెంచడమే కష్టం. అలాంటిది తొమ్మిది మంది పిల్లల పోషణ, ఆరోగ్యం, పెంపకం అంటే.. అసలు ఊహిస్తుంటేనే కలవరం రేపే ప్రయాస. ఇక ఆ మహాతల్లి ఏం చేస్తుందో..? ఈమధ్య వాళ్ల థర్డ్ బర్త్ డే వార్తలు వచ్చాయి. అందరూ క్షేమం, ఆరోగ్యవంతులు కూడా. పైన ఫోటో అదే.

– ఎమ్మెస్సార్ (ముచ్చట నుంచి)



టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో డేరింగ్ అండ్ డాషింగ్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు పూరీ జగన్నాథ్. చాలా తక్కువ టైమ్ లోనే టాప్ డైరెక్టర్లలో ఒకడిగా నిలిచారు. తన సినిమాలతో యూత్ కి ఆల్ టైమ్ ఫేవరెట్ డైరెక్టర్ గా మారిపోయారు. టాలీవుడ్ లో తనకంటూ ఓ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. పూరీ జగన్నాథ్ సినిమాలకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. ఇప్పటికీ ఆయన సినిమాలంటే చాలు పడి చచ్చేవారు చాలామంది ఉన్నారు. స్టార్ హీరోతో సమానంగా ఫ్యాన్ బేస్ సొంతం చేసుకున్న డైరెక్టర్ పూరీ జగన్నాథ్. ఒకప్పుడు బ్యాక్ టు బ్యాక్ బ్లాక్ బస్టర్లతో రికార్డులు సృష్టించారు పూరీ జగన్నాథ్. కానీ ఏమైందో ఏమో గాని గత కొంత కాలం నుంచి తన మార్క్ హిట్ ని ఇవ్వలేకపోతున్నారు. ఆయనకు వరసగా ఫ్లాప్ లు ఎదురవడంతో ఆయన అభిమానులు చాలా ఫీల్ అవుతున్నారు.

# అక్కినేని హీరోలతో డాషింగ్ డైరెక్టర్!

గత పది సంవత్సరాల నుంచి డజన్ సినిమాలు చేశారు. కానీ అందులో హిట్లు కంటే ఫ్లాపులే ఎక్కువగా ఉన్నాయి. మధ్యలో టెంపర్, ఇస్మార్ట్ శంకర్ లాంటి సినిమాలతో తన మార్క్ చూపించినా ఆ తరువాత ఆ స్థాయిలో హిట్లు కొట్టలేకపోయారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న లైగర్ సినిమా డిజాస్టర్ అయింది. మళ్ళీ ఈ ఏడాది డబుల్ ఇస్మార్ట్ తో వచ్చారు. ఈ సినిమా కూడా నిరాశపరించింది. ఇన్ని ఫ్లాపులు ఉన్నా కానీ పూరీ జగన్నాథ్ కి ఉన్న క్రేజ్ మాత్రం తగ్గట్లేదు. ఇప్పటికీ ఫ్యాన్స్ ఆయన స్ట్రాంగ్ కంబ్యాక్ ఇస్తారని బలంగా నమ్ముతున్నారు. పోకిరి, గోలీమార్, బిజినెస్ మ్యాన్, టెంపర్, ఇస్మార్ట్ శంకర్ లాంటి సినిమాలు ఆయనకి స్ట్రాంగ్ క్యామ్ బ్యాక్ హిట్లే. ఆ రేంజిలో పూరీ జగన్నాథ్ కం బ్యాక్ హిట్ ఇస్తారని ఆయన ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఇదిలా ఉంటే తాజాగా మరో సినిమాకు సిద్ధమవుతున్నారు పూరి జగన్నాథ్. తన నెక్స్ట్ సినిమా కోసం హీరోని వెతికే పనిలో పడ్డ ఆయనకి తాజాగా అక్కినేని కాంపౌండ్ నుంచి పిలుపు వచ్చినట్లు తెలుస్తుంది.

అక్కినేని హీరోలు కూడా ప్రస్తుతం తమ రేంజికి తగ్గ హిట్లని అందుకోలేకపోతున్నారు. నాగార్జున నా సామీరంగాతో సంక్రాంతికి మంచి హిట్ అందుకున్నారు. కానీ నాగ చైతన్య, అఖిల్ మాత్రం వరుస పరాజయలు ఎదురుకుంటున్నారు. ప్రస్తుతం పూరీ జగన్నాథ్ లాగానే స్ట్రాంగ్ కం బ్యాక్ బ్లాక్ బస్టర్ కొట్టడానికి ఆకలి మీద ఉన్న పులీలా ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పూరీ జగన్నాథ్ తో సినిమా చేసేందుకు ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. నాగార్జున, నాగ చైతన్య, అఖిల్ వీరి ముగ్గురిలో ఎవరికైనా కానీ సెట్ అయ్యే కథ రాస్తే ఆ సినిమా చేయడానికి వారు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుంది. పూరీ జగన్నాథ్ అక్కినేని కాంపౌండ్ కోసం రికార్డులు బద్ధలయ్యే స్టోరీ రాసేందుకు రెఢీ అవుతున్నట్లు తెలుస్తుంది. వారి కోసం మంచి కథ రాసేందుకు పూరీ వారితో టచ్ లో ఉండబోతున్నట్లు టాలీవుడ్ ఫిల్మ్ సర్కిల్స్ నుంచి తెలుస్తుంది. ఈ విషయం తెలియగానే అక్కినేని ఫ్యాన్స్ చాలా సంతోషిస్తున్నారు. సినిమా సెట్ అయ్యి రిలీజ్ అయ్యి హిట్ టాక్ తెచ్చుకుంటే రికార్డులు బద్ధలవడం ఖాయం అని కామెంట్స్ చేస్తున్నారు. మరి చూడాలి ఈ కాంబో నుంచి అఫీషియల్ అనౌన్స్మెంట్ ఎప్పుడు వస్తుందో..!!

- ఐ డ్రీమ్ పోస్ట్ సౌజన్యంతో..

# భీమ్ గెలిచాడు.. మరి రామరాజు?

ఎస్.ఎస్ రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ చిత్రం బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలవడంతో.. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ ల మార్కెట్ బాగా పెరిగిపోయింది. ఎవరికి ఎక్కువ పేరు వచ్చిందనేది పక్కన పెడితే, వీరిద్దరూ ఒక్కసారిగా పాన్ ఇండియా స్టార్ డమ్ సంపాదించారు. ఇద్దరి స్టార్ ట్యాగ్స్ కూడా మారిపోయాయి. ట్రిపుల్ ఆర్ తర్వాత ఇప్పటికే తారక్ 'దేవర 1' సినిమాతో మరో సక్సెస్ తన అకౌంట్ లో వేసుకున్నారు. దీంతో ఇప్పుడు అందరి దృష్టి చెర్రీ 'గేమ్ ఛేంజర్' పై పడింది. రాజమౌళితో సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టిన హీరోలు, ఆ వెంటనే డిజాస్టర్లు రుచి చూస్తారనే ఓ బ్యాడ్ సెంటిమెంట్ ఇండస్ట్రీలో ఉంది. అయితే 'దేవర' చిత్రంతో హిట్టు కొట్టి మిథ్ బ్రేకర్ గా నిలిచాడు ఎన్టీఆర్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ యాక్షన్ డ్రామా.. టాక్ తో సంబంధం లేకుండా బాక్స్ ఆఫీస్ వద్ద రూ. 500 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టింది. ఈ నేపథ్యంలో రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' సినిమాతో ఎలాంటి విజయం సాధిస్తాడు? ఎన్ని కోట్ల వసూళ్లు రాబడతాడు? తారక్ మూవీ కలెక్షన్స్ ను క్రాస్ చేయగలడా? అంటూ రెండు సినిమాలను పోల్చి విశ్లేషణలు చేస్తున్నారు. 'గేమ్ ఛేంజర్' చిత్రానికి శంకర్ దర్శకత్వం వహిస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే దర్శకుడు మునుపటి ఫార్మ్ లో లేడు. ఇటీవల ఆయన్నుంచి వచ్చిన 'భారతీయుడు 2' చిత్రం డిజాస్టర్ గా మారడమే కాదు, ట్రోలింగ్ స్టఫ్ గా మారింది. కాబట్టి రామ్ చరణ్ ఫ్యాక్టర్ మీదనే ఈ సినిమాపై జనాల్లో ఆసక్తిని రేకెత్తించాల్సిన అవసరం ఏర్పడింది. నిజానికి 'దేవర' కంటే ముందు కొరటాల శివ 'ఆచార్య' వంటి డిజాస్టర్ అందుకున్నాడు. దీంతో ఎన్టీఆర్ ఒక్కడే సినిమాని తన భుజాన వేసుకొని జనాల్లోకి తీసుకెళ్లాడు. పాన్ ఇండియా వైడ్ గా ప్రమోషన్స్ చేసి సినిమాకి బజ్ తీసుకొచ్చాడు. యావరేజ్ కంటెంట్ అయినా సరే, తన స్టార్ పవర్ తో బాక్సాఫీస్ వద్ద సినిమాని నిలబెట్టాడు. అలానే ఇప్పుడు 'గేమ్ ఛేంజర్' భారాన్ని మొత్తం రామ్ చరణ్ తన భుజాల మీద వేసుకోవాల్సిన అవసరముంది. దూకుడుగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుంది. 'దేవర' సినిమాకి నాలుగు చార్ట్ బస్టర్ సాంగ్స్ తో పాటుగా అదిరిపోయే బ్యాగ్రౌండ్ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఇక్కడ 'గేమ్ ఛేంజర్' మ్యూజిక్ విషయానికొస్తే, ఇప్పటి వరకూ రిలీజ్ చేసిన రెండు పాటలు ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదు. సో ఈ సినిమాకి బజ్ క్రియేట్ అయ్యేలా చూడాల్సిన బాధ్యత చరణ్ మీద ఉంది. అయితే సంక్రాంతికి విడుదల అవుతుండటం 'గేమ్ ఛేంజర్' కు కలిసొచ్చే ప్రధాన అంశం. మామూలుగానే పొంగల్ సీజన్ లో వచ్చే సినిమాలకు టాక్ ఎలా ఉన్నా, ఓపెనింగ్స్ కు డోకా ఉండదు. అదే పాజిటివ్ టాక్ వస్తే మాత్రం రామ్ చరణ్ సినిమాకు బాక్సాఫీస్ వద్ద తిరుగుండదు. ఇప్పటికైతే ఆర్ఆర్ఆర్ హీరోలలో భీమ్ హిట్టు కొట్టి మంచి జోష్ లో ఉన్నాడు. మరి రామరాజు ఎలాంటి విజయాన్ని అందుకుంటాడు? భీం మీద పైచేయి సాధిస్తాడా లేదా? అనేది వేచి చూడాలి. – తుపాకి.కామ్ సౌజన్యంతో...



# అమ్చీ ముంబై.. ఆ కొందరి చేతుల్లోనే!

అమ్చీ ముంబై.. ముంబైనెరిగినవారు బాగా వాడే మాట. దేశ ఆర్థిక రాజధాని. ఫ్యాషన్‌కు ప్యారిస్. అండర్ వరల్డ్ అడ్డా. ఇలా చెప్పుకుంటూ పోతే.. వడాపావుతో ఉదయాన్నే పని ప్రారంభించేందుకు లోకల్ ట్రైన్ ఎక్కే సామాన్యుడి నుంచి.. ఎగిసిపడే అరేబియన్ సముద్రపు అలల ఒడ్డున అరేబియన్ గుర్రాలపై విహరించే సంపన్నుల వరకూ కలల నగరం. సుమారు 1.30 కోట్ల మంది జనాభా కలిగి.. ఆసియాలోనే అత్యంత ధనికులెక్కువ మంది ఉన్న అర్బనైజ్డ్ కాంక్రీట్ జంగల్. అలాంటి ముంబైలో 10 శాతం భూమి ఆరుగురి చేతుల్లో ఉందంటే మీరు నమ్మగలరా? కానీ, నమ్మితీరాలి. ఎలా అంటే.. అందుకోసారి మనం స్లమ్ రిహాబిలిటేషన్ అథారిటీ నిర్వహించిన సర్వే గురించి తెలుసుకోవాలి.

| | |
|---|---|
| Godrej family | 3,401 acres |
| FE Dinshaw Trust | 683 acres |
| Pratapsingh Surji Vallabhdas family | 647 acres |
| Jeejeebhoy Ardeshir Trust | 508 acres |
| AH Wadia Trust | 361 acres |
| Byramjee Jeejeebhoy Trust | 269 acres |

Source: Slum Rehabilitation Authority (SRA)



**మహారాష్ట్రలో మురికివాడల అభివృద్ధి కోసం పని చేస్తున్న ఎస్ఆర్ఏ అనే సంస్థ సర్వే ప్రకారం.. ముంబై రియల్ ఎస్టేట్ వ్యాపారం మొత్తం లక్ష ఎకరాల్లో విస్తరించి ఉంటే.. అందులో నివాసయోగ్యమైన భూమి 34వేల ఎకరాలు. ఆ మొత్తం భూమిలో కేవలం కొందరు భూస్వాములు మాత్రమే ట్రస్టులు, ప్రైవేట్, కార్పొరేట్ సంస్థల పేరుతో 20 శాతం భూమి కలిగి వుంటే, నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఆ 20 శాతంలో సగం భూమి విఖ్రోలి ప్రాంతంలో గోద్రెజ్ కుటుంబానికి చెందిందన్నది ఆ నివేదిక సారాంశం.**

### గోద్రెజ్ ప్రాపర్టీస్!

ముంబైలోని విఖ్రోలి ప్రాంతంలో ఎస్ఆర్ఏ సర్వే ప్రకారం.. గోద్రెజ్ కుటుంబం 3,400 ఎకరాలకు పైగా భూమిని కలిగివుంది. ఈస్టన్ ఎక్స్‌ప్రెస్ హైవేలో ఉన్న ఈ భూమి అత్యంత విలువైనది కావడంతో ఇప్పటివరకూ ముంబైలో అగ్రశ్రేణి భూయజమానుల జాబితాలో గోద్రెజ్ కుటుంబం పేరే ప్రధానంగా వినిపిస్తోంది. సబ్బులు, ఇతర గృహోపకరణాల నుంచి మొదలు కుంటే రియల్ ఎస్టేట్ వరకూ ప్రతీ రంగంలోనూ విస్తరించిన గోద్రెజ్ గ్రూప్ ఇప్పుడు విడిపోగా.. అది గోద్రెజ్, తన సోదరుడు నాదిర్ గోద్రేజ్‌కు ఐదు భారీ పరిశ్రమలు రాగా, కజిన్స్ అయిన జంషేద్, స్మితకు అన్‌లిస్టెడ్ ఇండస్ట్రియల్ సెక్టార్‌లోని అనుబంధ సంస్థలతో పాటు ముంబైలోని ప్రధాన ఆస్తిగా చెప్పుకుంటున్న భూమి దక్కింది.

3,400 ఎకరాల ల్యాండ్ గోద్రేజ్ కుటుంబం పేరిట ఉన్నప్పటికీ.. వాటిని పొందే విషయంలో ల్యాండ్ సీలింగ్ రిజర్వేషన్స్‌తో కూడిన పరిమితు లున్నాయి. ముఖ్యంగా విఖ్రోలి సెంట్రల్ సబర్బన్ భాగంలో గోద్రేజ్ భూముల్లో అడవులు, మడ అడవులు, సముద్ర తీర ప్రాంతం ఉండటంతో ఈ రిజర్వేషన్ తప్పనిసరి. ఈ క్రమంలో అలా కొంత భూమిని గోద్రేజ్ కుటుంబం కోల్పోయినప్పటికీ.. వారికి దక్కే భూమి విలువ రూ.30వేల కోట్లుం టుందని ఓ అంచనా. ఇక బయట మార్కెట్‌లో రియల్ ఎస్టేట్ బూమ్ ప్రకారమైతే రూ.50వేల కోట్ల విలువ ఉంటుందన్నది ఎస్ఆర్ఏ సర్వే సంస్థకు ముంబై సెంట్రల్ సబర్బన్‌కు చెందిన ఓ రియల్ ఎస్టేట్ డెవలపర్ చెప్పిన లెక్క.

### ఫ్రమోజ్ దిన్షా ట్రస్ట్!

ఇక గోద్రేజ్ కుటుంబం తర్వాత మరో బడా భూయాజమాన్యం కలిగి ఉన్న ఫ్యామిలీ ఫ్రమోజ్ దిన్షాలది. వీరు స్థాపించిన ట్రస్ట్ పేరు మీద ముంబైలో సుమారు 683 ఎకరాల భూమిని కలిగి ఉన్నారు. మలాడ్ పరిసర ప్రాంతాల్లో వీరు ఈ భూమి కలిగి ఉన్నట్టు ఎస్ఆర్ఏ సర్వే సంస్థ వెల్లడించింది. పార్సీ కుటుంబీకుడైన ఫ్రమోజ్ దిన్షా ఫైనాన్షియర్, పెద్ద ల్యాండ్ లార్డ్. అయితే, ఈ కుటుంబానికి చెందిన భూములను పలుమార్లు మహారాష్ట్ర ప్రభుత్వం భూపరిమితి చట్టాల పేరుతో పెద్దమొత్తంలో స్వాధీనం చేసుకున్న దాఖలాలూ ఉన్నాయి.

### మిగిలినవారి కథ..?

ఇక గోద్రేజ్, ఫ్రమోజ్ దిన్షాల తర్వాత.. ప్రతాప్ సింగ్ వల్లభదాస్ సూర్జీ కుటుంబం ముంబైలోని భాండూప్ ప్రాంతంలో 647 ఎకరాల భూమిని కలిగి ఉంది. అలాగే, జీజీభాయో ఆర్దేషిర్ ట్రస్ట్ ముంబైలో నాలుగో అతి పెద్ద భూ యజమానిగా సర్వేలో తేలింది. ఈ ట్రస్ట్ పేరిట చెంబూరులో 508 ఎకరాల భూమి ఉంది. ఇక మరో పార్సీ కుటుంబీకుడైన వాడియా ట్రస్ట్‌కు కుర్లాలో 361 ఎకరాల భూమి ఉండగా, చెంబూరు ప్రాంతంలో మూడింట ఒకటో వంతు వీరి పేరిటనే ఉండేదనేది ఎస్ఆర్ఏ సర్వే సంస్థ చెబుతున్న మరో రిపోర్ట్. కుర్లా ప్రాంతంలో ఉన్న ఈ అత్యంత విలువైన భూమిని 19వ శతాబ్దం ప్రారంభంలో ఆర్దేషిర్ హోర్ముస్జీ వాడియా ఏడాదికి కేవలం రూ.3,587కు లీజుకు తీసుకున్నారు. కానీ, వారి పేరిట క్రమంగా క్రమబద్ధీకరణ కావడంతో పాటు ఆ 361 ఎకరాల్లో ఇప్పుడు చాలా వరకూ కబ్జాలకు గురైందన్నది ఎస్ఆర్ఏ నివేదిక బహిర్గతం చేసిన విషయం. అలాగే బైరామ్జీ బీబీభాయ్ గ్రూప్ ముంబైలోని వివిధ ప్రాంతాల్లో తన ట్రస్ట్ పేరిట 269 ఎకరాల భూమిని కలిగి ఉంది. ఈ కుటుంబం 1830లోనే ఈస్ట్ ఇండియా కంపెనీ నుంచి మొత్తం 12 వేల ఎకరాలతో కూడిన ఇప్పుడు ముంబై మహా నగరంలో కలిసిన ఏడు గ్రామాల్లోని భూమిని పొందారు. అంతేకాదు, ప్రస్తుతం ముంబై ఐకానిక్ హోటల్‌గా వెలుగొందే తాజ్ హోటల్ పక్కన బాంద్రా ఎండ్ ప్రాంతంలోనూ వీరి భూములు న్నాయి. వీరితో పాటు సర్ మహమ్మద్ యూసుఫ్ ఖోట్ ట్రస్ట్, వీ.కే.లాల్ ఫ్యామిలీ, ఇతర కొందరు ప్రైవేట్ భూస్వాములు ముంబైలోని కంజుర్ మార్గ్, కాండివాలీ ప్రాంతాల్లో పెద్దఎత్తున భూములు కలిగి ఉన్నారు. అయితే, ముంబై భూ యజమానుల్లో పార్సీలదే ఆధిపత్యం.

తళుకుబెళుకుల ముంబై మహానగరంలో పార్సీలే అందరికంటే పెద్ద ల్యాండ్ లార్డ్స్. మధ్యయుగ కాలంలో భారతదేశంలో పాలకుల తరఫున వ్యవసాయ ఉత్పత్తులపై కొందరు పన్నులు వసూళ్లు చేసేవారు. వారినే జమీందార్లనీ, దేశ్ ముఖ్‌లనీ, ఖోట్‌లనీ వివిధ పేర్లతో పిలుస్తుంటాం. బ్రిటీషర్స్ ముంబైని పాలించే సమయంలో మరాఠా హిందువులు, కొంకణ్ ముస్లింలతో సహా చాలామంది సంపన్నులకు అనేక గ్రామాల నిచ్చారు. ఓపీయమ్ వంటి నల్లమందుతో పాటు పత్తి వ్యాపారంలో వారు తమ అదృష్టాన్ని పరీక్షిం చుకోగా, అందులో పార్సీలు బాగా విజయవంత మయ్యారు. దాంతో వారు మరింత ఎదిగి ఈ ద్వీపకల్పంలో ల్యాండ్ లార్డ్స్‌గా ఎదిగినట్టు సర్వే వెల్లడించింది. అయితే, ఈ ప్రైవేట్ వ్యక్తులు, బడా బిజినెస్ మ్యాగ్నెట్స్, ట్రస్టులు, సంపన్న కుటుంబాలవారే గాకుండా ముంబై పోర్ట్ ట్రస్ట్, నేషనల్ టెక్స్‌టైల్స్ కార్పొరేషన్, మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, సెంట్రల్ రైల్వే, వెస్ట్రన్ రైల్వే వంటి ప్రభుత్వరంగ సంస్థలూ భారీగా భూములు కలిగివున్నట్టు స్లమ్ రిహాబిలిటేషన్ సంస్థ సర్వే వెల్లడించింది.

మొత్తంగా ముంబై వంటి మహానగరాన్ని పార్సీ కుటుంబాలు ఎలా శాసిస్తున్నాయో చెప్పడానికి.. ఫిలాంత్రోపిస్టులుగా పరోపకారం పేరుతో క్యాపిటలిజం ఎలా వేళ్లూనుకుపోయిందో కళ్లకు కట్టేందుకు ఎస్ఆర్ఏ సర్వేలో వెల్లడైన భూవివరాలు ఓ చిన్న ఉదాహరణ మాత్రమే.

- రమణ కొంటికర్ల

(కర్టసీ: హిందూస్థాన్ టైమ్స్)

## మద్యం షాపు తరలించాల్సిందే..!

- మునిపేటలో ఉద్రిక్తత
- కదం తొక్కిన మహిళలు
- మద్యం షాపు తరలించాలని ఆందోళన
- జనావాసాలకు దగ్గరగా షాపు ఏర్పాటుపై ఆగ్రహం
- ఉదయం 8 నుంచి రాత్రి 11 గంటల వరకూ అమ్మకాలు
- దిగి వచ్చిన ఎక్సైజ్ అధికారులు
- రెండు మూడు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ



(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

చిలకపాలెం పంచాయతీ మునిపేట గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. నూతన మద్య పాలసీలో భాగంగా కొత్తగా షాపు దక్కించుకున్న నిర్వాహకులు, జనావాసాలకు సమీపం గా, ఇక్కడి షిర్డీసాయిబాబా ఆలయానికి అతి దగ్గరగా ఇష్టా రాజ్యంగా అమ్మకాలు సాగిస్తున్న వైనంపై మహిళలు కోపోద్రి క్తులయ్యారు. నిబంధనలకు విరుద్ధంగా హిందూ మనోభావా లను గౌరవించకుండా మద్యం షాపు ఏర్పాటు చేయడంపై మండిపడుతూ ఇక్కడి మహిళలు రోడ్డెక్కారు. వెంటనే షాపు ఇక్కడి నుంచి తరలించకపోతే తీవ్ర పరిణామాలను చవి చూడాల్సి ఉంటుందని, తీవ్ర ప్రతిఘటనలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. మద్యం షాపులో ఉదయం 8 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకూ అమ్మకాలు యథేచ్ఛగా నిబంధనలకు విరుద్ధంగా సాగిపోతున్నాయని, దీంతో ఈ ప్రాంతంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతు న్నాయని, మందుబాబుల నిర్వాకం కారణంగా తామెవ్వరం బయటకు రాలేకపోతున్నామని వాపోయారు. ముఖ్యంగా తాగుబోతుల భాష, వారి ఆగడాలు అస్సలు భరించలేని విధంగా ఉన్నాయని ఆవేదన చెందారు. ఇప్పటికైనా అధికా రులు సమస్యను వీలున్నంత వేగంగా పరిష్కరించి, ఇక్కడి నుంచి మద్యం షాపును వేరేచోటుకు తరలించాలని, లేదంటే తామంతా ఉద్యమిస్తామని తేల్చిచెప్పారు. షాపు నిర్వాహకు లతో వాగ్వాదానికి దిగారు. ఈ నేపథ్యంలో సమాచారం అందుకున్న ఎక్సైజ్ సీఐ గోపాలకృష్ణ ఘటనా స్థలికి చేరుకు న్నారు. సమస్య తీవ్రతను గుర్తించి రెండు మూడు రోజుల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తాము తీసుకుని వెళ్లామని సీఐతో మహిళలు విన్నవించారు. సీఐ సానుకూలంగా స్పందించ డంలో గొడవ తాత్కాలికంగా సద్దుమణిగింది.

## మీకు ఓటేశాను.. నాకు పిల్లను చూసి పెళ్లి చేయండి..!



ఎమ్మెల్యేను కలిసి ఓ వ్యక్తి చేసుకున్న విజ్ఞప్తి ప్రస్తుతం తెగ వైరల్ అవుతోంది. తనకు వయసు అయిపోతోందని, పెళ్లి చేయాలని ఎమ్మెల్యేను కలిసి ఓ వ్యక్తి వేడుకున్నాడు. "నేను ఎన్నికల్లో మీకే ఓటు వేశాను.. అందుకు బదులుగా నాకు పెళ్లి కుమార్తెను వెతికిపెట్టండి" అంటూ ఆ వ్యక్తి తన ప్రతిపాదనను ఎమ్మెల్యే ముందుంచాడు. అది విని ఆ ఎమ్మెల్యే షాక్ అయ్యారు. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు. ఆ ఎమ్మెల్యే ఎవరు. ఈ సంఘటన ఎక్కడ జరిగింది అనే విషయాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికల్లో ఓట్లు వేసి మనం ఎమ్మెల్యేలను, ఇతర ప్రజాప్రతినిధులను ఎన్నుకుంటూ ఉంటాం. మన పరిధిలో ఉన్న సమస్యలను గెలిచిన ప్రజాప్రతినిధులకు చెప్పుకుని, వాటిని పరిష్కరించేలా చూసుకుంటాం. సమస్యలు అంటే రోడ్లు, తాగునీరు, పక్కా ఇళ్లు, పింఛన్లు, రేషన్‌కార్డులు ఇలా ఎన్నో సమస్యలను చెప్పుకుని.. వాటిని సాధించుకునేలా చూస్తాం. కానీ ఓ వ్యక్తి మాత్రం తన నియోజకవర్గ ఎమ్మెల్యే వద్దకు విచిత్రమైన కోరికతో వచ్చి చెప్పుకున్నాడు. తనకు వయసు మీద పడుతోందని, ఎవరూ పిల్లను ఇవ్వడం లేదని తన ఆవేదనను వెళ్లగక్కాడు. అంతటితో ఆగకుండా ఎవరైనా అమ్మాయిని చూసి తనకు పెళ్లి కూడా చేయాలని ఎమ్మెల్యేను వేడుకున్నాడు. పైగా తాను ఎన్నికల్లో ఆయనకే ఓటు వేశానని, అందుకే తనకు పెళ్లి చేయాలని కోరాడు.

ఉత్తర్‌ప్రదేశ్‌లోని చర్ఖారీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన బ్రిజ్‌భూషణ్ రాజ్‌పుత్‌కు ఈ విచిత్రమైన అనుభవం ఎదురైంది. నియోజకవర్గ పర్యటనలో భాగంగా కారులో వెళ్తున్న ఎమ్మెల్యే బ్రిజ్‌భూషణ్ రాజ్‌పుత్ మహోబా ప్రాంతంలో రోడ్డు పక్కన ఉన్న పెట్రోల్‌బంక్‌లో పెట్రోల్ కొట్టించుకునేందుకు ఆగారు. ఈ సందర్భంగా అక్కడ ఎమ్మెల్యే ఉన్నారని గమనించిన అఖిలేంద్ర ఖరే అనే వ్యక్తి.. తాను చేస్తున్న పనిని వదిలిపెట్టి ఎమ్మెల్యే కారు వద్దకు పరిగెత్తాడు. పరుగు పరుగున వచ్చిన అఖిలేంద్ర ఖరేను చూసిన ఎమ్మెల్యే బ్రిజ్‌భూషణ్ రాజ్‌పుత్ ఏం కావాలని అడిగారు. దానికి ఆ వ్యక్తి చెప్పిన సమాధానం విని ఎమ్మెల్యే షాక్ అయ్యారు.

తన వయసు 44 ఏళ్లు అని తెలిపిన అఖిలేంద్ర ఖరే.. ఇంకా పెళ్లి కాలేదని ఎమ్మెల్యే ముందు మొరపెట్టుకున్నాడు. ఈ క్రమంలోనే తనకు ఎవరైనా అమ్మాయిని చూసి పెళ్లి చేయాలని ఎమ్మెల్యే బ్రిజ్‌భూషణ్ రాజ్‌పుత్‌కు విజ్ఞప్తి చేశాడు. అది విని కాస్త ఆశ్చర్యపోయిన ఎమ్మెల్యే.. పెళ్లి కుమార్తెను చూడాలని తననే ఎందుకు అడుగుతున్నావని అఖిలేంద్ర ఖరేను ప్రశ్నించారు. అయితే అందుకు బదులు ఇచ్చిన అఖిలేంద్ర ఖరే.. గత యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో తన ఓటు ఆయనకే వేసినట్లు తెలిపాడు. తాను ఓటు వేసి గెలిపించినందుకు గానూ.. తనకు ఓ అమ్మాయిని చూసి పెళ్లి చేయాలని కోరాడు.

మొదట అది విని కాస్త ఆశ్చర్యపోయిన ఎమ్మెల్యే బ్రిజ్‌భూషణ్ రాజ్‌పూత్.. ఎలాంటి అమ్మాయి కావాలని అఖిలేంద్ర ఖరేను అడిగారు. దానికి బదులు ఇచ్చిన అఖిలేంద్ర ఖరే.. కొన్ని వర్గాలకు చెందిన మహిళలు వద్దని పేర్కొన్నాడు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే.. ఎవరి పట్లా కులవివక్ష చూపకూడదని సూచించారు. దేవుడు ఎవరితో పెళ్లి రాసిపెడితే వారితోనే వివాహం జరుగుతుందని సమాధానం ఇచ్చారు. అయితే అఖిలేంద్ర ఖరే పెళ్లి త్వరగా కావాలని కోరుకుంటున్నానని పేర్కొన్న ఎమ్మెల్యే.. తనకు ఓటేసినందుకు గానూ తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఇక ఎంత జీతం వస్తుందని ఎమ్మెల్యే.. అఖిలేంద్ర ఖరేను ప్రశ్నించగా.. నెలకు రూ.6వేల జీతం వస్తుందని, తనకు 13 బిగాల భూమి కూడా ఉందని వివరించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రిజ్‌భూషణ్ రాజ్‌పుత్, అఖిలేంద్ర ఖరే మధ్య జరిగిన ఆ సంభాషణను స్థానికులు వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.

- శివరామచారి తాటికొండ

## నిరాశ్రయులకు అల్పాహారం



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

జిల్ ఫౌండేషన్ సేవలు అందరికీ ఆదర్శం కావాలని ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శాసపు జోగినాయుడు అన్నారు. గొంటివీధిలోని పట్టణ పేదల నిరాశ్రయుల భవనం (నైట్ షెల్టర్)లో జిల్ ఫౌండేషన్ జాడ సాయి ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి పేదలకు అల్పాహారం అందించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న జోగినాయుడు అల్పాహారం అందించి మాట్లాడుతూ జిల్ ఫౌండేషన్ సత్యసాయి, జాడ సాయి ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, వేసవిలో వీరు చేసిన సేవలు చాలా అమూల్యమని, జాడ సాయి జన్మదినాన పేదల ఆకలి తీర్చే కార్యక్రమాలను చెయ్యటం మంచి విషయమన్నారు. జిల్ ఫౌండేషన్ సత్యసాయి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తన జన్మదినాన పార్టీలకు, కేకులు, అధిక ధనాన్ని వృధా చేసేబదులు, అన్నదానాలు గాని, రక్తదాన శిబిరాలను గాని నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్ ఫౌండేషన్ సభ్యులు, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ నంది ఉమాశంకర్, పలు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

























## మాజీ సైనికుల సమస్యలకు పరిష్కారం

(సత్యంన్యూస్,నరసన్నపేట)




మాజీ సైనికుల సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని సైనిక సంక్షేమ అధికారిణి ఏ శైలజ తెలిపారు. శనివారం స్థానికంగా నిర్వహించిన మాజీ సైనికుల సమావేశంలో పలు ఆంశాలుపై ఆమె మాట్లాడారు. మాజీ సైనికులకు వితంతువులకు ఏ సమస్య వచ్చినా సైనిక సంక్షేమ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. ఈ సందర్భంగా నరసన్నపేట మాజీ సైనికుల యూనియన్ చైర్మన్ విశ్రాంత లెఫ్టినెంట్ దేవలింగం సాంబశివరావు మాట్లాడుతూ సైనిక సంక్షేమం కోసం యూనియన్ ఎల్లప్పుడూ ముందు ఉంటుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ ఫౌండర్ విశ్రాంత సుబెదార్ మేజర్ కలివరపు సాయిరామ్, ప్రెసిడెంట్ విశ్రాంత లెఫ్టినెంట్ డొంకాన రమేష్, విశ్రాంత సుబేదార్లు కార్యదర్శి దుప్పట్ల మురళి, కోశాధికారి పంగ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉమా కవికి కవితా పురస్కారం

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)




గార ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సాహితీ చైతన్య కిరణాలు, బాల కథానియం అధ్యక్షులు డా. భోగెల ఉమామహేశ్వరరావు (ఉమా కవి)కి కవితా పురష్కారం వరించింది. ఈ మేరకు శనివారం ఒక ప్రటన విడుదల చేశారు. గత నెలలో కాలిఫోర్నియా వీక్షణం వ్యవస్థాపక అధ్యక్షురాలు డా. కే. గీతా మాధవి అంతర్జాలంలో గురువు అంశం పై కవి సమ్మేళనం నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా గురువు విజ్ఞాన నేత్రం అన్న ఆంశంపై ఉమాకవి కవిత వినిపించారు. కవిత చదివి వినిపించినందుకుగాను వీక్షణం వ్యవస్థాపక అధ్యక్షురాలు కవితా పురస్కారం ప్రకటించారన్నారు. ఇటీవల హైదరాబాదులో గంటా మనోహర్ రెడ్డి, అరవల రవీంద్రబాబు వీక్షణం కవితా పురస్కార ప్రశంస పత్రాన్ని అందిస్తూ, అభినందించారు. అంతర్జాల కవితా కవి సమ్మేళనంలో హైదరాబాదుకు చెందిన గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్ సమన్వయకర్తగా పాల్గొన్నారు. కవి సమ్మేళనం లో ఎస్ రత్నలక్ష్మి, చీదెళ్ల గీతాలక్ష్మి, మేడిశెట్టి యోగేశ్వరరావు, కందుకూరి శ్రీరాములు, అమృతవల్లి అవధానం, డా. కందేపి రానా ప్రసాద్, గంటా మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా సంఘాల బలోపేతం

(సత్యంన్యూస్,శ్రీకాకుళం)

కూటమి ప్రభుత్వం హయాంలో డ్వాక్రా సంఘాల బలోపేతంకు కట్టుబడి ఉందని టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్ స్పష్టం చేశారు. నగరంలోని 44వ డివిజన్ పరిధిలో సమాఖ్యకు సంబంధించిన డ్వాక్రా సంఘాల వార్షిక మహాజనసభను శనివారం స్థానిక రెల్లివీదిలో నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ మహిళలు కేవలం వంటింటికే పరిమితం కాకుండా మనోధైర్యంతో ఆత్మవిశ్వాసంతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా సంఘాలు సమాజంలో సుస్థిర స్థానం సంపాదించి స్వర్ణాంధ్ర అభివృద్ధికి అండగా నిలవాలన్నారు. మహిళలను అన్నివిధాలుగా అభివృద్ధి చేసి, వారి గౌరవం కాపాడాలని ఉద్దేశంతో టీడీపీ పనిచేస్తుందన్నారు. జై సంతోషిమాతా సమైఖ్య గ్రూప్ అధ్యక్షురాలు మాడుగుల శ్రీదేవి, ఉపాధ్యక్షురాలు ధనాల దీప్తికుమారి, కోశాధికారి కట్టుమూరి జయ, కార్యదర్శి ఆకుల పవిత్ర, సహాయ కార్యదర్శి వడ్డి వేణు లను సమైఖ్య గ్రూపు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో 44వ డివిజన్ ఇన్‌చార్జ్ కవ్వాడి సుశీల, సాయి, ఆర్పీ తదితరులు పాల్గొన్నారు.



## మహిళల భద్రతపై అవగాహన

(సత్యంన్యూస్,శ్రీకాకుళం రూరల్)

కిల్లిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నగర మహిళా పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మహిళా భద్రత సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాలు అంశాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా పోలీస్‌స్టేషన్ ఎస్ఐ కె.లక్ష్మి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. ఆకర్షణకు లోను కాకుండా క్రమశిక్షణాయుతమైన జీవితాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ప్రధానంగా బాలికలు చాలా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ ఎన్. పార్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గురుగుబెల్లి శశికళ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## సహకార సంఘాలకు చేప పిల్లలు పంపిణీ



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడికుదిటి ఈశ్వరరావు శనివారం కలెక్టరేట్ ఆవరణలో చేప పిల్లలను సహకార సంఘాలకు పంపిణీ చేశారు. చేప పిల్లల 40 శాతం సబ్సిడీపై ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన ద్వారా అందజేసినట్లు చెప్పారు. మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు మత్స్య శాఖ ద్వారా స్వదేశీ మత్స్యకార సహకార సంఘాలకు లీజుకు ఇచ్చినట్లు తెలిపారు. మత్స్యశాఖ జేడీ శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు 183 ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మత్స్య శాఖ ఏడీ సత్యనారాయణ, రణస్థలం తహసీల్దార్ ప్రసాద్, సహకార సంఘాలు పాల్గొన్నాయి.

## సీనియర్లు జూనియర్లకు ఆదర్శంగా ఉండాలి




(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు ఆదర్శంగా ఉండి కళాశాలని అభివృద్ధి పథంలో పయనించేటట్లు తోడ్పడాలని కళాశాల విద్య రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎస్.శోభారాణి పిలుపునిచ్చారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) లో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన శోభారాణి మాట్లాడుతూ కొద్ది రోజుల్లో కళాశాల నాక్ గుర్తింపునకు వెళ్తున్నందున మంచి స్థానాన్ని పొందేటట్లు కృషి చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సురేఖ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు డిగ్రీలో చక్కగా చదివితే, మంచి జీవితానికి పునాది ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ రోణంకి హరిత, స్టూడెంట్ యూనియన్ కోఆర్డినేటర్ ప్రదీప్, ఎన్‌సీసీ అధికారి వై. పోలినాయుడు, కళాశాల పూర్వ విద్యార్థి చిలక విజయభాస్కర్, సీపీడీసీ పూర్వవిద్యార్డులు, పేరెంట్స్, కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

## ఇలా అయితే 'రీచ్' కాలేము

(మొదటిపేజీ తరువాయి)

పెద్దలకు చెందిన వ్యక్తులు తవ్వుతున్నారు. వీటిని స్టాక్‌పాయింట్‌కు తరలించకుండా విశాఖకు యథేచ్ఛగా రవాణా చేస్తున్నారు. జిల్లాలో శుక్రవారం నాటికి సరుబుజ్జిలి మండలం కాఖండ్యాంలో మాత్రమే ఇసుక స్టాక్ పాయింట్ ఉంది. అక్కడి నుంచే జిల్లా అవసరాలకు ఇసుకను వినియోగించాలి. ఇది కేవలం ప్రభుత్వ ప్రకటనగానే చూడాలి. జిల్లా అవసరాల కోసం గతంలో 26 రీచ్‌లను నిర్వహించేవారు. వాటిలో రెండు రీచ్‌లు విశాఖకు కేటాయించేవారు. గత ఆరు నెలలుగా జిల్లాలో అధికారిక ఇసుక రీచ్‌లు లేకుండా జిల్లా అవసరాల కోసం ఇసుక అందుబాటులో ఉంది. అంటే ఏ స్థాయిలో ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.

తమ నియోజకవర్గాల్లో ఉన్న రీచుల్లో తామే ఇసుక తవ్వుకోవచ్చని ఎమ్మెల్యేలు భావించారు. చివరకు పక్క జిల్లాల నుంచి వచ్చినవారి ట్రాక్టర్లలో స్వయంగా ఇక్కడి ఎమ్మెల్యేలే ఇసుకను లిఫ్ట్ చేస్తున్నారు. కావాలనుకుంటే గోపాలపెంట ఇసుక ర్యాంపు ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పారతో ఇసుకను తీసుకొని ట్రాక్టర్‌లో లోడ్ చేస్తున్న ఫొటోను ఈ నెల 18న ఈనాడు పత్రికలో చూడొచ్చు. ఇప్పటికే నారాయణపురం, గార వద్ద డి-సిల్ట్ తొలగించే పనులను టీడీపీ పెద్దల జోక్యం కారణంగా అమరావతికి చెందిన వ్యక్తులు దక్కించుకున్నారు. దీన్ని వ్యతిరేకించలేకపోయిన జిల్లా ప్రజాప్రతినిధులు వారి పరిధిలో ఉన్న రీచ్‌లను వేరొక ప్రాంతానికి చెందినవారు వచ్చి తరలించుకుపోతే చూస్తూ ఉండాలా అన్న వాదన వినిపిస్తున్నారు. దీంతో ఈ వ్యవహారంలో నేరుగా ప్రభుత్వ పెద్దలు జోక్యం చేసుకున్నట్టు ప్రచారం ఉంది. నివగాం ఇసుక రీచ్‌కు టెండర్లు పడకుండా స్థానిక టీడీపీ నాయకులు అడ్డుకున్నా, ఇక్కడ కూడా ర్యాంపు వేరే వారు ఎగరేసుకుపోతారని తెలుస్తుంది.

**అద్దెకొరకు**

శ్రీకాకుళంలో డే అండ్ నైట్ జంక్షన్ వద్ద గల లయా ల్యాబ్ బిల్డింగ్‌లోని సెకండ్ ఫ్లోర్, థర్డ్ ఫ్లోర్ (22X150) కామన్ హాల్ మెడికల్ హోల్‌సేల్ షాపులకు గాని, డాక్టర్ ప్లాజాకు గాని, ఆఫీసులకు గాని అద్దెకు ఇవ్వబడును.

- సంప్రదించగలరు -

94403 72300, 98487 96626

# అభివృద్ధే ధ్యేయం

-సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

- నాగావళి నదికి రక్షణగోడ నిర్మాణంపై చర్చ

- సానుకూలంగా స్పందించిన చంద్రబాబునాయుడు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు తనకు వచ్చిన ప్రతీ అవకాశాన్ని వినియోగించుకుని సీఎం చంద్రబాబునాయుడు దృష్టికి, ఇతర శాఖల మంత్రుల దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్తూ వాటికి పరిష్కారం అందించే దిశగా కృషి చేస్తూ ముందుకు కదులుతున్నారు ఎమ్మెల్యే గొండు శంకర్. విజయవాడలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో టీడీపీ ప్రతినిధులతో సమావేశం అనంతరం ఎమ్మెల్యే శంకర్ సీఎం చంద్రబాబును కలుసుకొని నియోజకవర్గ సమస్యలపై నివేదికలను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో మాట్లాడుతూ బందరువానిపేట, పీజీ పేటలో ఫిష్ ల్యాండింగ్ జెట్టీ నిర్మాణం కోసం, నాగావళి నది కొత్త వంతెన వద్ద కుడివైపు రక్షణగోడ నిర్మాణం కోసం, వంశధార నది కళింగపట్నం వద్ద సముద్రంలో కలిసే దగ్గర గ్రోన్, దిశ మార్పు కోసం గోడ నిర్మాణం చేపట్టాలని, కళింగపట్నం బీజ్‌ను అభివృద్ధి కోసం, అదే విధంగా నాగావళి నది పీజీ పేట దగ్గర సముద్రం కలిసే దగ్గర బీచ్ ఎంక్రోచ్‌మెంట్ అవ్వకుండా గోడ నిర్మాణం కోసం ప్రతిపాదనలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్టు ఎమ్మెల్యే వివరించారు. వీటిపై చంద్రబాబు చర్చిస్తూ సానుకూలంగా స్పందించినట్టు ఎమ్మెల్యే తెలిపారు. నివేదికలను సిద్ధం చేయాలని, త్వరలో అభివృద్ధి పనులకు సంబంధించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమస్యను చెప్పిన వెంటనే స్పందించి పరిష్కారం చూపేందుకు సిద్ధమైన గొప్ప విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే శంకర్ అన్నారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడుల సహకారంతో త్వరలో ఈ పనులు చేపడతామన్న ఆశాభావం ఎమ్మెల్యే శంకర్ వ్యక్తం చేశారు.



# జగనన్న కాలనీలో అవస్థలు

- మౌలిక సదుపాయాలు లేమి

- పట్టించుకోని అధికారులు

(సత్యంన్యూస్, శ్రీకాకుళం)



జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లావ్యాప్తంగా జగనన్న లే-అవుట్లలో ఇదే పరిస్థితి. విద్యుత్ సౌకర్యం మినహా మిగతా మౌలిక సదుపాయాలు కానరావడంలేదు. కొన్ని జగనన్న లే-అవుట్లలో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. లే-అవుట్లలో బోర్లు వేసి మోటార్లు బిగించి ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు ఇచ్చినా సాంకేతిక కారణాల వల్ల నీరు అందడం లేదు. వాటర్‌హెడ్ ట్యాంక్‌లు ఉన్నా ఇంటింటికీ కుళాయి వినియోగంలోకి రాలేదు. బోర్లు వేసి వాటి నిర్వాహణను విడిచిపెట్టేయడంతో బోర్లు శిథిలావస్థకు చేరుతున్నాయి. కాలనీల్లో అంతర్గత రోడ్లు కంకం వేసి విడిచిపెట్టేయడంతో లబ్ధిదారులకు పెద్ద సమస్యగా మారింది. భారీ వర్షాల సమయంలో రోడ్లపై నీరు చేరి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీల్లో కాలువల నిర్మాణం చేయకపోవడంతో మురుగు నీరు రోడ్డుపైకి చేరి చెరువులను తలపిస్తున్నాయి.



ఎచ్చెర్ల మండలం కుశాలపురం గ్రామ పంచాయ తీలో ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో జగనన్న కాలనీ ఇండ్లకు సరైన రహదారి, మురుగు కాలువలు లేక రోడ్డుపైకి మురుగునీరు చేరి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇటీవల కురిసి వర్షాల కు ఈ సమస్య మరింత తీవ్రం కావడంతో లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు.

### సొంత ఖర్చుతో మరమ్మతులు

ఎచ్చెర్ల మండలం పరిధిలో ఉన్న కుశాలపురం శ్రీకాకుళం నగర పాలక సంస్థలో విలీన పంచాయతీ. కార్పొరేషన్ పరిధిలో కుశాలపురం విలీనం కావడంతో మండల అధికారులు కుశాలపురం జగనన్న కాలనీ వైపు కన్నెత్తి చూడడం లేదు. కాలనీలో సమస్యలను ఎవరికి విన్నవించాలో తెలియడం లేదని గ్రామానికి చెందిన విశ్రాంత పోలీసు అధికారి, బీజేపీ నాయకులు పైడి సాంబమూర్తి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగనన్న కాలనీలో వేసిన బోరు వారం రోజులుగా వినియోగంలో లేదని తెలిపారు.



స్థానికులు తాగునీటి కోసం సమీపంలోని పొలాల్లో ఉన్న నేలబావిని ఆశ్రయిస్తున్నారన్నారు. ఎన్నో వ్యయప్రయాసలతో తాగునీటిని తీసుకువస్తున్నారని తెలిపారు. దీంతో ఆయనే సొంత ఖర్చులతో బోరును మరమ్మతు చేయించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపించారని కాలనీ వాసులు తెలిపారు. కుశాలపురం పరిధిలో ఉన్న జగనన్న కాలనీని పంచాయతీలో భాగంగా గుర్తించారా, కార్పొరేషన్‌లో వార్డుగా గుర్తించారో తెలియడం లేదని వాపోతున్నారు. మండల, కార్పొరేషన్ అధికారులను సంప్రదిస్తున్నా ఎవరూ దీనిపై స్పష్టత ఇవ్వడం లేదని కాలనీ వాసులు చెబుతున్నారు. కాలనీలో శాశ్వత ప్రాతిపదికన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.



## నైతిక విలువలు అలవర్చుకోవాలి

(సత్యంన్యూస్, టెక్కలి)



నైతిక విలువలు విద్యార్థి దశ నుంచే అలవాటు పడాలని బూరగాం జిల్లాపరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు గుట్ల రాము అన్నారు. టెక్కలి భగవాన్ శ్రీ సత్యసాయి ట్రస్ట్ సౌజన్యంతో 8,9,10 తరగతుల విద్యార్థులకు భగవంతుడు ఒక్కడే నిజమైన స్నేహితుడు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల నుంచే భగవంతునిపై నమ్మకం పెంచితే నైతిక విలువలు అలవడుతాయన్నారు. సత్యసాయి ట్రస్ట్ విద్యార్థులను ఆధ్యాత్మిక చింతన వైపు నడిపించి సమాజాన్ని ఉన్నత స్థితికి చేర్చాలనే సదుద్దేశంతో ప్రతి ఏటా ఇటువటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి.రాము, పాఠశాల ఉపాధ్యాయులు సింహాచలం, మాణిక్యం, చంద్రప్రభ, రోజా అచ్యుతరావు, వెంకటలక్ష్మి, రమేష్‌కుమార్, పెద్దకోట వెంకటరావు, అలివేలు, సత్యసాయి భక్తుడు వైకుంఠరావు మాస్టర్ పాల్గొన్నారు.

## మేలు చేస్తున్నారా..! ముంచేస్తున్నారా?

(మొదటిపేజీ తరువాయి)

అందుబాటులో ఉండేది. 12 శాతం సుంకం విధించిన తర్వాత పామాయిల్ రూ.105, సన్‌ఫ్లవర్ రూ.123కి విక్రయించారు. ప్రభుత్వం ఆయిల్ ట్రేడ్ వ్యాపారులతో సమావేశం నిర్వహించి పామాయిల్ రూ.110, సన్‌ఫ్లవర్ రూ.124కు రైతుబజార్లో ప్రత్యేక విక్రయ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించింది. దీంతో బహిరంగ మార్కెట్‌లో అప్పటి వరకు ఇదే ధరకు లభించే వంటనూనెలను ప్యాకెట్‌కు రూ.5 నుంచి రూ.10 పెంచి విక్రయించడం ప్రారంభించాయి. ప్రత్యేక కౌంటర్లు కొన్ని రోజుల్లో మూతపడిన తర్వాత బహిరంగ మార్కెట్‌లో లభ్యమయ్యే ధరకే కొనుగోలు చేయాల్సిన పరిస్థితి. ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా వ్యాపారులకు ప్రయోజనం కలిగించేలా వ్యవహరిస్తుందన్న విమర్శలను మూటగట్టుకుంటుంది. సాధారణంగా మార్కెట్ ఒడిదుడుకులకు అనుగుణంగా ధరలు పెరగడం, తగ్గడం ఉంటుంది. ఈ ఏడాది మినపపప్పుకు డిమాండ్ ఉందని ధరలు పెంచితే, వచ్చే సీజన్‌కు మినప పంట పెరిగి ధర తగ్గిపోతుంది. కానీ ప్రభుత్వమే ఒక బెంచ్ మార్క్‌ను క్రియేట్ చేయడం వల్ల రేటు తగ్గినా కూడా తగ్గించడానికి వర్తకులు దిగిరావడంలేదు. ఇప్పుడంటే సుంకం విధించడం వల్ల నూనె ధరలు పెరిగాయి కానీ, పప్పుదినుసుల ధరలు మాత్రం వాతావరణానికి అనుకూలంగా మారుతుంటాయి. ప్రభుత్వం ముందే తొందరపడటం వల్ల అంతకు మించి అమ్మి వ్యాపారులు సొమ్ములు చేసుకుంటున్నారు.

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.